ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక సమావేశం ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన, విద్యుత్ బకాయిలు, తదితర అంశాలపై ఇరు రాష్ట్రాల ప్రతినిధులు చర్చిస్తారు.

2. ఈ సాయంత్రం తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగే సమావేశం సత్ఫలితాలు ఇస్తుందనే ఆశాభావాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యక్తం చేశారు.

3. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 22న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు వచ్చే నెల 12 వరకు కొనసాగుతాయి.

4. సీనియర్ రాజకీయ వేత్త కే. కేశవరావు క్యాబినేట్ హోదాలో తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారుగా నియమితులయ్యారు

**CMs MEETING:**

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కీలక సమావేశం కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైదరాబాద్ మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ వేదికగా సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల నుంచి సంబంధిత శాఖల మంత్రులు , అధికారులు కూడా పాల్గొంటున్న నేపథ్యంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కూడా

లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు.  తెలంగాణ ఏర్పడి పదేళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన, ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యుత్ బిల్లుల బకాయిలు, మిగిలిపోయిన ఉద్యోగులను వారి సొంత రాష్ట్రాలకు బదిలీ చేయడం వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు.

MSL

**BANDI SANJAY**

బీజేపీ ప్రభుత్వ హయాంలో ఉగ్రవాదులు , నక్సలైట్ల వంటి సమస్యలను రూపుమాపి శాంతియుతమైన పాలన నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ రోజు బీజేపీ కార్యాలయంలో మీడియాతో జరిగిన చిట్ చాట్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ , ఆంధ్ర రాష్ట్రాల మధ్య సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలనేదే తమ ఉద్దేశం అని ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం సత్ఫలితాలు ఇస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను , రైతు ప్రయోజనాలు దెబ్బతీస్తూ రైతులను మోసం చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. అన్ని ప్రాంతాల సమానాభివృద్ధి సాధించాలనేదే తమ పార్టీ అభిమతమని మంత్రి తెలియజేశారు.

MSM

**BUDGET SESSION:**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈనెల 22న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు వచ్చే నెల 12 వరకు కొనసాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు సామాజిక మాధ్యమ వేదికగా తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్ ను ఈనెల 23న లోక్ సభ లో ప్రవేశపెడతామని మంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది

ముర్ము బడ్జెట్ సమావేశాల కోసం ఉభయ సభలను పిలిపించే ప్రతిపాదనను ఆమోదించారని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**JOIN:**

గద్వాల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏడవ ఎమ్మెల్యే. ఇప్పటి వరకు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, పోచారం శ్రీనివాస రెడ్డి, సంజయ్ కుమార్, కాలే యాదయ్య మొత్తం ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు.

PN

**NIRANJAN:**

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం ఈ లెక్కన వివరణ ఇవ్వాల్సి ఉందని బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి రాసిన బహిరంగ లేఖను మీడియాకు విడుదల చేసిన మాజీ మంత్రి ఫిరాయింపుల అంశంపై రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ఫిరాయింపులను నిరోధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఆచరణలో ఆ హామీని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.

**SHANKAR**

**జిహెచ్ఎంసి - ఆందోళన**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం ఈరోజు గందరగోళంగా మారింది. బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. అనంతరం కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫిరాయింపులు బీఆర్ఎస్ పార్టీ నే ప్రోత్సహించిందని విమర్శించారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం 15 నిమిషాలు వాయిదా వేశారు.

పిటిసి, హైదరాబాద్

**HEALTH NEET:**

కౌన్సిలింగ్ తేదీని ఇంకా ప్రకటించనందున నీట్ యూజీ వాయిదా పడిందన్న వార్తలు సరికాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. నీట్ యూజీ కౌన్సిలింగ్ వాయిదా పడిందని మీడియా కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఆ శాఖ ఈ విషయాన్ని స్పష్టం చేసింది.

**NSD**

**తనిఖీలు - భద్రాద్రి కొత్తగూడెం**

ఏజెన్సీలోని మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో రెండో రోజు కూడా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. ఈరోజు లక్ష్మీదేవిపల్లి మండలం గండ్రబంధం, బాసగుంపు గ్రామాలతో పాటు దుమ్ముగూడెం మండలం ముల్కనపల్లి గ్రామంలోని గుత్తి కోయ కుటుంబాలతో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి ఆయా మండలాల పోలీసులు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా

పరిశీలించారు. గ్రామాల్లోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని తెలిపారు.

Bhadradri Kothagudem

**కలెక్టర్ అభిలాష అభినవ్**

ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సరిగా అమలు అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో సంపూర్ణ అభియాన్ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సంపూర్ణ అభియాన్ పథకం పూర్తిగ అమలు కావాలంటే అధికారులందరూ కమిటీలు ఏర్పాటు చేసి సమన్వయంతో పని చేయాలని కోరారు.

సౌండ్ బైట్

పిటిసి, నిర్మల్

**సంపూర్ణత అభియాన్**

వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పలిమెల మండల కేంద్రంలో సంపూర్ణత అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుండి సంపూర్ణతా అభియాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నీతి ఆయోగ్ దేశవ్యాప్తంగా 500 బ్లాకులను ఎంపిక చేయగా అందులో జిల్లాలోని మహాముత్తారం, పలిమెల మండలాలు ఎంపికయ్యాయని తెలిపారు.

పిటిసి,  భూపాలపల్లి

**KESHAVA RAO:**

ఇటీవలే భారత రాష్ట్ర సమితి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ రాజకీయ వేత్త కే. కేశవరావు క్యాబినేట్ హోదాతో తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారుగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం కేశవరావు తన రాజ్యసభ ఎంపి పదవికి రాజీనామా చేశారు. 2013లో చంద్రశేఖరరావు నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీలో చేరడానికన్నా ముందు ఆయన 55 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆయన కుమార్తె జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి బిఆర్ఎస్ పార్టీని వీడి మార్చిలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

PN

**ARREST:**

పార్ధి గ్యాంగ్ అనే పిలవబడే బందిపోటు ముఠా లోని ఇద్దరు సభ్యులను నల్గొండ పోలీసులు అరెస్ట్ చేసి వారి నుండి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు శరత్ చంద్ర పవార్ ఈరోజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... అరెస్టైన ఇద్దరు ముఠా సభ్యులలో ఒకరు మహారాష్ట్రకు చెందిన కార్మికుడు పాండు రంగా, కాగా, మరో వ్యక్తి అదే రాష్ట్రానికి చెందిన రైతు శుభం అశోక్ లుగా గుర్తించామన్నారు. మరో ఇద్దరు వ్యక్తులు కశ్మీర్ శశిపాల్ భోస్లే, ఆదేశ్కా అనిల్ ఖాలే పరారీలో ఉన్నారు. జిల్లాలో జరిగిన హత్యతో పాటు మరో 32 కేసుల్లో ఈ ముఠా ప్రమేయం ఉంది. ఈ ముఠా నల్గొండతో పాటు రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 13, సంగారెడ్డిలో 11, సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 12 నేరాలకు పాల్పడ్డారు.

**PTC, NLG**

**BONALU:**

హైదరాబాద్ ఆషాఢమాసం బోనాలు రేపు ప్రారంభం కానున్నాయి. గోల్కొండ కోటలోని జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో రేపు తొలి బోనంతో ప్రారంభమై నెల రోజుల పాటు హైదరాబాద్ వ్యాప్తంగా ఈ వేడుకలు జరుగుతాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. కాగా, రేపు జరిగే బోనాల జాతర కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బోనాలకు వచ్చే భక్తుల కోసం జలమండలి గోల్కొండ కోటతో పాటు , జాతర జరిగే మార్గంలో పలుచోట్ల తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేసింది. గోల్కొండకు చేరుకునేందుకు వీలుగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. కాగా , కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గోల్కొండ కోటలో బోనాల జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

PN

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 6th JULY, 2024**

**SDP: MGL**

**PAGE NO: 01**

**<u>HEALTH- NEET</u>**: Union Health Ministry has clarified that news of deferment of NEET UG counselling is incorrect as the date for counselling has not been notified yet. The clarification came amid media reports regarding deferment of NEET UG counselling. NSD---3

**<u>CONSUMER-AUTOMOBILE</u>**: The Department of Consumer Affairs (DoCA) under Union Ministry of Consumer Affairs has launched the Right to Repair Portal India. It provides consumers with an easy access to information for repairing their products and enabling them to reuse it, thereby contributing to the circular economy as well as reduction of e-waste in a hassle-free manner. The Department of Consumer Affairs held a meeting with Automobile Associations to onboard companies onto the Right to Repair Portal India. Speaking at the meeting, Department of Consumer Affairs, Union Secretary, Nidhi Khare emphasized the need to enhance efforts towards democratization of repair manuals and videos, fostering a robust ecosystem for third-party repair services and establishing standards for them. NSD---10